




మొక్కను స్నేహితుడిగా భావించాలి

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతిఒక్కరూ మొక్కను ఒక స్నేహితుడిలా భావించి పెంచాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రూరల్ మండల పరిధిలోని కొత్తూరు వద్ద గల నగరవనం పార్కులో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, డిఎఫ్ఓ మహబూబ్‌బాషా, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో వనమహోత్సవానికి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారని చెప్పారు. ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్,. జిల్లా అటవీశాఖ అధికారి మహబూబ్‌బాషా మాట్లాడారు. ఆర్‌డిఒ అనూష, అటవీశాఖ అధికారులు ఉన్నారు.

నేటి నుంచి మెగా డిఎస్‌సి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని తొలిసంతకం చేసిన డిఎస్‌సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు పూర్తి చేసింది. నేటి నుంచి ఈనెల 30 వతేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఎనిమిది కేంద్రాల్లో 31,221 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పరీక్షల నిర్వాహణకు సంబందించి ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

- ఎనిమిది చోట్ల పరీక్ష కేంద్రాలు
- 31,221 మంది అభ్యర్థులు హాజరు
- ఈనెల 30వ తేదీ వరకు నిర్వహణ
- పరీక్షల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు



నగరంలో పరీక్షలు జరగనున్న నారాయణ ఇంజినీరింగ్ కళాశాల..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేటి నుంచి జిల్లాలో మెగా డిఎస్‌సి - 2025 పరీక్షలు సందడి మొదలుకానున్నాయి. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె కార్తీక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తీక్ ఈనెల 6నుంచి 30వ తేదీ వరకు డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల్లో 31221మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎండతీవ్రత దృష్ట్యా అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని డిఎం అండ్‌హెచ్ఒకు సూచించారు. పరీక్షలు పూర్తిగా కంప్యూటర్‌పై ఆన్‌లైన్‌లో జరుగుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులను సూచించారు. విద్య, పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని చెప్పారు. నిర్దిష్ట సమయానికి కంటే 90 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అభ్యర్థులను అనుమతిస్తామని, విద్యార్థులు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. డీఎస్సీ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 6281704160 , 8121947387, 8125046997 , 9398810958, 7995 649286, 7995789286, 9963069286, 7013837359 నెంబర్లలో సంప్రదించాలని ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ తెలిపారు. అభ్యర్థుల హాల్‌టికెట్లలో ఏవైనా చిన్నచిన్న తప్పులుంటే సరిచేసేలా పరీక్షా కేంద్రాల వద్ద చర్యలు చేపట్టినట్లు చెప్పారు. హాల్‌టికెట్లలో ఫొటోలు లేనివారు రెండు పాస్‌ఫొటోలు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులందరూ హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకు రావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ ఉదయభాస్కర్‌రావు, డిఇఒ బాలాజీరావు, డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ సుజాత, కావలి, నెల్లూరు ఆర్‌డిఒలు వంశీకృష్ణ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి పరీక్షా కేంద్రాల సమాచారం...

వస	పరీక్షా కేంద్రం	స్థలం
1.	ఐయాన్ డిజిటల్ జోన్	పొట్టేపాళెం నెల్లూరు రూరల్
2.	గీతాంజలీ ఇంజినీరింగ్ కాలేజీ	గంగవరం కోవూరు
3.	విశ్వోదయ ఇంజినీరింగ్ కాలేజీ	కావలి
4.	రామిరెడ్డి సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్	కావలి
5.	నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ	నెల్లూరు
6.	ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కాలేజీ	విద్యానగర్ (తిరుపతి జిల్లా)
7.	ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్ కాలేజీ	విద్యానగర్ (తిరుపతి జిల్లా)
	ఆదిశంకరా ఇంజినీరింగ్ కాలేజీ	గూడూరు (తిరుపతి జిల్లా)

ఆటోను ఢీకొన్న కారు

ఇద్దరు పొగాకు కూలీలు దుర్మరణం - మరో ఏడుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఆటో

ప్రజాశక్తి- ఆత్మకూరు

ఆటోను కారు ఢీకొనడంతో ఇద్దరు పొగాలకు కూలీలు దుర్మరణం చెందారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 9 మంది మహిళలు అదే గ్రామానికి చెందిన ఆటోలో ఎక్కారు. సమీప గ్రామమైన ముస్తాపురం గ్రామంలో పొగాకు గ్రేడింగ్ కూలీలుగా పనిచేసేందుకు బయల్దేరారు. నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఏఎస్ పేట క్రాస్ రోడ్ లో ఆటోను మలుపు తిప్పుతున్న సమయంలో మర్రిపాడు నుండి నెల్లూరుకు అతివేగంగా వెళుతున్నా కారు ఢీకొంది. ఈ సంఘటనలో కారు ఓవైపు ఆటో మరో వైపు పడిపోయాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటోడ్రైవర్ పుల్లారెడ్డి(45) ఆటోలో ప్రయాణిస్తున్న అజీమా (50) అనే మహిళ ఇద్దరు సంఘటన స్థలంలోని దుర్మరణం చెందారు.. మిగిలిన ఏడుగురిని 108 వాహనంలో అంబులెన్స్ లో ఆత్మకూరు లోని జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆత్మకూర్ సిఐ జి.గంగాధర్, స్థానిక ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.సిఐ గంగాధర్ ప్రమాద వివరాలు తెలియపరిచారు. .కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..


ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలంలోని ఓగూరు సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11 కె.వి పలుకూరు ఫీడర్ నందు లైనుకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించుటకు శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసింహం తెలిపారు.. ఆ ఫీడర్ల పరిధిలో ఉన్నటువంటి పలుకూరు, పలుకూరు పంచా యతీలోని మిగతా గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

'మెడికవర్'లో ఆధునిక చికిత్సలు

నెల్లూరు : నగరంలోని మెడికవర్ హాస్పిటల్ , మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక విధానాలతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) చికిత్సలు అందిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి. రంగ రామన్ తెలిపారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స ఎవరికి అవసరం, దాని ప్రాముఖ్యత, విధానాలను ఆయన అవగాహన కోసం ప్రజలకు వివరించారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) దీన్నే స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ అని కూడా అంటారన్నారు. ల్యుకేమియా, లింఫోమా, మైలోమా, ఎప్లాస్టిక్ ఎనీమియా అనే రకాలుగా పిలవబడే బ్లడ్ క్యాన్సర్ రోగులకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు చేయాల్సి వస్తుందని తెలిపారు.

పని గంటల పెంపు దుర్మార్గం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్




మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి-నెల్లూరు

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూలై 9న కార్మిక వర్గం ఏకమై సమ్మె చేసేందుకు సిద్ధపడుతున్న తరుణంలో రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిం చాలన్నారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మిక, ప్రజా వ్యతిరేకమన్నారు. శాస్త్ర సాంకేతిక అభివద్ధి జరుగుతున్న కాలంలో ఏఐ విస్తరించి మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణమన్నారు. కనీస వేతనాలు పెంచ డానికి ప్రభుత్వం సిద్ధపడకుండా ఇటువంటి దుర్మార్గమైన నిర్ణయం తీసుకోవడం మంచిది కాదన్నారు. ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నదన్నారు. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివద్ధి నిరోధకమైందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణం లేబర్ కోడ్సు, దాని అనుబంధ రూల్సు ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జూలై 9న జరగనున్న జాతీయ సమ్మెకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.

అదనంగా పన్నులు పెంచడం లేదు..

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్



కమిషనర్ నందన్

ఆస్తికి తగిన పన్ను సవరణ కార్యక్రమం ద్వారా ఆస్తులను రీ సర్వే చేసి తగిన పన్నులు విధిస్తున్నామని పన్నులను అదనంగా పెంచడం లేదని నెల్లూరు నగర కమీషనర్ వై. ఒ.నందన్ తెలిపారు. అన్ని డివిజన్లలో పలు అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ వై ఓ నందన్ కోరారు.కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలకు నిధులు సమీకరణ కోసం ప్రజలు సహకరించాలన్నారు.

పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలం జి మేకపాడు లోని ఎపి ఆదర్శ పాఠశాలలో చేరేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యుదాస్ తెలిపారు. ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి, ఇంటర్ ప్రథమ ఏడాదిలో ప్రవేశాలకు గతంలో ఆన్‌లైనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించనట్లు తెలిపారు. ఏడు ,ఎనిమిది, తొమ్మిది తరగతులలో ప్రస్తుతం మిగిలి ఉన్న సీట్లు బర్తికి దరఖాస్తు చేసుకునేందుకు విద్యాశాఖ కమిషనర్ మరో అవకాశం కల్పించారని దాస్ చెప్పారు. 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఏడాదికే ప్రభుత్వంపై వ్యతిరేకత

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ఈనెల 4న వైసిపి నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత పేర్కొన్నారు. గురువారం ఆమె నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌పి కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన తండ్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు. అధికారులు వారి పరిధి దాటి నియంతల వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజల సమస్యలపై గళమెత్తితే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు.



మాట్లాడుతున్న కాకాణి పూజిత

రేషన్ దుకాణాలలో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని పలు రేషన్ దుకాణాలను విజిలెన్స్ శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విజిలెన్స్ సి.ఐ ఎ. శ్రీహరి రావు, ఎ.ఓ.బి. వెంకట రెడ్డి తమ సిబ్బందితో కలసి మండలంలోని కోడూరు గ్రామంలోని చౌక దుకాణాన్ని తనికీ చేశారు. డిటి శివయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ నందన్

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇన్‌ఛార్జి కలెక్టర్ కె. కార్తీక్, కమిషనర్ వై.ఒ నందన్ సూచించారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, నెల్లూరు నగర పాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వి.ఆర్ కళాశాల కూడలి నుంచి ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ పర్యావరణహిత ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యా మ్నాయంగా జౌళి, నార సంచులను మాత్రమే వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ అశోక్ కుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణం పామూరు రోడ్డు కూడలిలో కందుకూరు పురపాల సంఘం ఆధ్వర్యంలో మొక్కల నాటింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. సబ్ కలెక్టర్ టి. శ్రీ పూజ మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ కె అనూష, అటవీ శాఖ అధికారులు, మెప్మా సిబ్బంది, తెదేపా పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు గుర్రం మాల్యాద్రి, రఫీ, చదలవాడ కొండయ్య ఉన్నారు.



కందుకూరులో మొక్క నాటుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

కోర్టు ఆవరణంలో.. ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని కందుకూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి కొరారు. బుధవారం కందుకూరు కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బార్ అధ్యక్షులు వలేటి శ్రీధర నాయుడు, వైస్ ప్రెసిడెంట్ కే పవన్ కుమార్ ,జనరల్ సెక్రెటరీ సిహెచ్ మురళీధర్ ,సీనియర్ న్యాయవాదులు ఎం మహేశ్వరరావు, పి తిరుమలరావు, ఎల్ బ్రహ్మయ్య ఉన్నారు.

తోటపల్లిగూడూరు : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కషి చే యాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదాని కష్ణప ట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురు వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. ఆదాని కష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు అత్యంత ఘ నంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీడీఓ వెంకటేశ్వరరా వు ముఖ్య అతిధిగా పాల్గొన్నారుమండ లం నరుకూరులో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం జరిగింది. ఈ కార్య క్రమంలో సర్పం చ్ శారద పాల్గొన్నారు. ఎంపీటీసీ కె.రఘుబా బు, గ్రామకార్యదర్శి ప్రవ ళిక, అన్నం శ్రీనివాసులు ఉన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి హేనా మాట్లాడారు.



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి - వలేటివారిపాలెం. పర్యావరణ పరిరక్షణకు విఘాతంగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని ఎంపీడీఓ కే నరేంద్ర దేవ్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐటిసి, ఎం ఎస్ కే, మైరాడ సంస్థల సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించారు. గురువారం మండలంలోని చుండి మోడల్ స్కూల్ లో పాఠశాల విద్యార్థుల చేత మొక్కలు నాటించారు.

కాకార్లపాలెంలో.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని అంగన్వాడీ సూపర్వైజర్ కొత్తూరి సునీత అన్నారు. ఐసీ డీఎస్ సీడీపీఓ కె శర్మిష్ట సూచనల మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని మండలంలోని కాకర్లపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది మొక్కలు నాటారు.

నెల్లూరు డెస్క్ : నెల్లూరు నగరం 11వ డివిజన్ సరస్వతి నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలఋం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులందరూ ర్యాలీని నిర్వహించారు. ఓవెల్ పాఠశాలల సీ.ఎం. డి ఆర్ .వేణు, సీ.ఈ.వో. ప్రమీల, ఈ.డి బాలు ,జి.ఎం. మహదేవ్, డీ.జీ.ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు .



వలేటివారిపాలెంలో..

'కాకాణి' కి మూడ్రోజులు కస్టడి..!

బెయిల్ పిటిషన్ 9కి వాయిదా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి



కాకణి గోవర్ధన్‌రెడ్డి

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మూడు రోజులు పోలీసు కస్టడికిస్తూ న్యాయమూర్తి సుమ తీర్పునిచ్చారు. గురువారం నెల్లూరు జిల్లా ఐదవ మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పైనా, పోలీసు కస్టడికి సంబందించి వాదనలు జరిగాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వాదోపవాదనలు సాగాయి. రుస్తుం మైనింగ్ అవినీతి, కేసుకు సంబందించి కాకాణిని విచారించాలని, ఆయనను ఐదు రోజులు పోలీసు కస్టడికి ఇవ్వాలని ప్రభుత్వ తరపు న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ వాదనలు వినిపించారు. కాకాణికి నెల్లూరు సెంటర్ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 9వతేదికి ఆయన రిమాండ్ ముగుస్తుంది. ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాదులు రోజారెడ్డి, ఉమామహేశ్వరరావు వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విని న్యాయమూర్తి సుమ గురువారం సాయంత్రం తీర్పు వెలువరించింది. బెయిల్ పటిషన్‌ను ఈనెల 9 వతేదికి వాయిదా వేశారు. పోలీసు విచారణ నిమిత్తం మూడు రోజులు కస్టడికి అనుమతిస్తూ తీర్పు నిచ్చారు. శుక్రవారం ఉదయం కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు విచారణ నిమిత్తం కస్టడికి తీసుకోనున్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్‌ను కలిసిన 'హంస' నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా పబ్లిసిటీ సెక్రెటరీ మజహార్ల, జిల్లా నాయకులుకలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తీక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.నాయకులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో గుర్తింపు పొందిన ఏకైక సంఘం ఎపి హంస అని ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపిస్తుందన్నారు. గౌరవ సలహాదారులు పరిమళ ,జిల్లా నాయకులు జలీల్ అహమ్మద్, గౌస్ బాషా, రాజయ్య, మురళి,నాగరాజమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నేటి నుంచి చంద్రన్న పల్లె పండుగ

రూ.11 కోట్లు పనులు ప్రారంభం


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేటి నుంచి 9వ తేదీ వరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చంద్రన్న పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే అనేక పనులు పూర్తి చేశామని, తాజాగా నేటి నుంచి నాలుగు రోజుల పాటు 18 గ్రామాల్లో రూ.11 కోట్లతో నిర్మించిన రోడ్లు, డ్రెయినేజీ పనులను ప్రారంభిస్తునానమని తెలిపారు. పల్లెల్లో పండుగలా ఈ కార్యక్రమ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామ న్నారు. నేటి ఉదయం 8గంటలకు గొల్లకందుకూరు గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, తరువాత సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి, కందమూరు గ్రామాలలో కార్యక్రమం జరుగుతుం దన్నారు. 2వ రోజు 7వ తేది దొంతాలి, ఆమంచర్ల ఉప్పుటూరు, సౌత్మాపూరు, 3వ రోజు 8వ తేదీ కలివెలపాళెం, పెనుబర్తి, మాదరాజుగూడూరు, కాకుపల్లి, 4వ రోజు 9వ తేది ములు మూడి, కొమ్మరపూడి, కొండ్లపూడి, పొట్టేపాళెం గ్రామాలలో చంద్రన్న పల్లెపండుగ కార్యక్రమ నిర్వహిస్తున్నామన్నారు. ఎపిని ముందుకు నడిపిస్తున్న సిఎం చంద్రబాబు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు.

బెంగుళూరు మామిడిలను కొనేవారే లేరు..

ముందుకురాని జ్యూస్ ఫ్యాక్టరీల నిర్వాహకులు - తోటలోనే పండిపోతున్న కాయలు

ప్రజాశక్తి-కందుకూరు : బెంగుళూరు మామిడికాయల కొనుగోలుకు జ్యూస్ ఫ్యాక్టరీలు ఇంతవరకు ముందుకు రాలేదు. కొన్ని ప్రాంతాల్లో తోతపూరి అని పిలిచే ఈ రకం జ్యూస్ ఫ్యాక్టరీలు కొనుగోలు చేస్తాయి. రాష్ట్రంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. జ్యూస్ ఫ్యాక్టరీలు ఉలవపాడు కేంద్రంగా పనిచేసే దళారుల ద్వారా కందుకూరు నియోజకవర్గంలో లభించే బెంగుళూరు మామిళ్లను కొనుగోలు చేస్తారు. ఏటా ఏప్రిల్ మూడో వారం నుంచి బెంగుళూరు మామిళ్ల కొనుగోలుకు దిగే జ్యూస్ ఫ్యాక్టరీలు ఈసారి జూన్ మొదటి వారం వచ్చినప్పటికీ ఈ వైపు కన్నెత్తి చూడలేదు. జ్యూస్ ఫ్యాక్టరీలలో గత ఏడాది జూస్ 60 శాతం వరకు నిల్వలు ఉన్నందువల్లనే ఈ సారి కొనుగోలుకు ఈవైపు రాలేదని తెలిసింది. కేవలం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాత్రమే జ్యూస్ ఫ్యాక్టరీలు కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. నెల్లూరు జిల్లాతో పోలిస్తే ఉమ్మడి చితూరు జిల్లాలో బెంగుళూరు పంట సాగు ఎక్కువ. ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతులు బెంగళూరు మామిడి చెట్లను ఎక్కువగా సాగు చేస్తారు. ఈ ఈసారి అక్కడ బెంగళూరు కాయలను కేవలం కిలో నాలుగు రూపాయలకే కొనుగోలు చేయడానికి జ్యూస్ ఫ్యాక్టరీలు ముందుకు వస్తున్నాయి. కనీస ధర కిలోకు రూ. 12 ఇవ్వాలని రైతులు అక్కడ పట్టు పట్టడంతో అక్కడి ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. అయినా ఇంత వరకు రాజీ కుదరలేదు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యూస్ ఫ్యాక్ట రీలుఈ జిల్లాలో బెంగుళూరు రకం మామిడి కాయలు కొనుగోలుకు రాలేదు. జ్యూస్ ఫ్యాక్టరీలు ఏటేటా జ్యూస్ తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తాయి. జ్యూస్ ఫ్యాక్టరీలు కొనుగోళ్లకు రాకపోవడంతో అ మధ్య కొందరు వ్యాపారులు ఉలవపాడు కేంద్రంగా కిలో రూ. 9లకు బెంగుళూరు మామిళ్లను కొనుగోలు చేశారు. గూడూరు ప్రాంతంలో పచ్చళ్ల తయారు చేసే ఒక ఫ్యాక్టరీ ఈ కొనుగోలు జరిపింది. ఆ ఫ్యాక్టరీకి కేవలం పచ్చిగా ఉండే బెంగుళూరు మామిడి కాయలు మాత్రమే అవసరం. ఇప్పుడు బెంగుళూరు మామిడి పక్వ దశకు రావడంతో వారం రోజులుగా ఆ ఫ్యాక్టరీ ఇక్కడ కొనుగోళ్లు నిలిపివేసింది. దీంతో పండిపోతున్న బెంగళూరు మామిళ్ళను ఎవరికి విక్ర యించాలో తెలియక మామిడి తోటల కౌలు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



నేలరాలడానికి సిద్ధంగా ఉన్న బెంగుళూరు మామిళ్లు

వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ ప్రసన్న

ప్రజాశక్తి-కోవూరు: మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రసన్నకుమార్‌పై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బ్రోకర్లంతా ఆయన చుట్టూనే ఉన్నారని, పనిచేసే నాయకులు, కార్యకర్తలు, వేమిరెడ్డి దంపతుల నడుస్తున్నారని వివరించారు. గురువారం ఈ మేరకు కోవూరులోని కల్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవూరు మండలపార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొడవలూరు మండలపార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఎస్సీ సెల్ నాయకుడు దారా విజయ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిఎల్ రావు, చెంచు కిషోర్, ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరుపేట సీనియర్ నాయకులు వీరేంద్ర బాబు తదితరులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. 2019లో ఎన్నికలు చేయడానికి కూడా డబ్బు లేక అప్పుల పాలైన నీకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. అలాంటివి వేమిరెడ్డి దంపతులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. అప్పుల పాలైన ప్రసన్నకుమార్ రెడ్డి ప్రస్తుతం 50 కోట్లతో భవనం నిర్మిస్తున్నారని, ఎన్ని అక్రమాలు చేస్తే ఇంత భవనం నిర్మిస్తున్నావో సమాధానం చెప్పాలన్నారు. ప్రసన్న భాష, యాస పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు. ప్రజలకు సేవ చేయడానికి వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలకు సేవ చేస్తూనే ముందుకు సాగుతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమకు క్రమశిక్షణ నేర్పారని, అందుకే తాము సైలెంట్‌గా ఉంటున్నామన్నారు. ప్రసన్న లాంటి బ్రోకర్ రాజకీయాలు తమకు చేతకావని చెప్పారు. పార్టీ ఇన్‌ఛార్జులు గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్న సంగతి గమనించాలని, కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, నాయకులను కాపాడుకోలేని దుస్థితిలో వైసిపి ఉందని ఘాటుగా విమర్శించారు. గతంలో చైర్మన్ పదవులను అమ్ముకున్న చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిదని ధ్వజమెత్తారు. ఈవీఎంలు అంటున్న ప్రసన్నకుమార్.. 2009, 2012, 2019 లో ఎలా గెలిచారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పారు. వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే.. తాము కూడా సరైన రీతిలో ఎదురుదాడికి దిగుతామన్నారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే ఉందని, అందుకే 2024లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. వెన్నుపోటు పొడిచిన వాళ్లే వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. వేమిరెడ్డి దంపతుల మీద అవాకులు, చెవాకులు పేలితే సరైన జవాబు ఇస్తామన్నారు. కోవూరులో పాత, కొత్త నాయకులు కలిసి పనిచేస్తున్నారని, వారందరికీ వేమిరెడ్డి దంపతులు అండగా ఉన్నారన్నారు. వైసిపికి ప్రజలు రెడ్ లైట్ వేశారు కాబట్టే ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. నమ్మి ప్రోత్సహించిన చంద్రబాబు నాయుడు కి వెన్నుపోటు పొడిచిన చరిత్ర ప్రసన్నకుమార్‌రెడ్డిదేనని గుర్తు చేశారు.


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వైసిపి అంటే బందిపోట్ల పార్టీ అని, గత ఐదేళ్ళ బందిపోట్ల పాలన చేసిన పార్టీకి గ్రామంలో ఉండే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్లను 3000 నుంచి 4 వేలకు, 6000 కు పెంచి అందిస్తోందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఒక్క వ్యక్తికి కూడా పింఛను తొలగించలేదన్నారు. పెన్నా కరకట్ట మొత్తాన్ని దోచుకుతిన్న ప్రసన్న కుమార్ రెడ్డి నీవు బతుకు నెల్లూరు జిల్లాలో ఎవరికి అర్థమైనా చెబుతారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాలి గోటికి కూడా సరిపోని ప్రసన్న కుమార్ రెడ్డి ఆయన్ను విమర్శించడం సరికాదని చెప్పారు. మరోసారి వేమిరెడ్డి దంపతులను గాని, కూటమి ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే.. తాము కూడా ప్రసన్న చిట్టా విప్పుతామని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీరెడ్డి, బుచ్చి టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్‌రెడ్డి, విడవలూరు మండలాధ్యక్షులు ఏటూరి శ్రీహరిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయాలు వస్తున్నాయని వాటిని వినియోగించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్ చేయడం అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం స్థాయిలో ప్లాస్టిక్ రీసైకిల్ చేసే యూనిట్లను నిర్మించాలి వాటికి ప్రత్యేక రాయితీలను కల్పిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణహిత జీవనం సాగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఈ కార్యక్రమం ను జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సునీత, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కిషన్ డాక్టర్ కోట డాక్టర్ అశోక్ డాక్టర్ సురేష్ తేజ బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో సాంబశివ చారిటబుల్ ట్రస్టు అధినేత నిత్యాన్నదాత కంచి పవనిశేషర్లరెడ్డి తన దాతృత్వ సేవలను కొనసాగిస్తున్నారు. ఇటీవల మున్సిపల్ పరిధిలో మృతి చెందిన పలు కుటుంబాల వారికి తమ ట్రస్టు తరఫున గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని ,, 15వ వార్డుకు చెందిన ఎటూరి గురువయ్య, 16వ వార్డుకు చెందిన షేక్ సాక్ వాలి, 17వ వార్డుకు చెందిన షేక్ ఖాజారంతుల్లా, 5వ వార్డులో షేక్ పర్వీన్ , ఖాదర్ బాషా 22వ వార్డుకు చెందిన ఇండ్ల అంకమ్మ, 23వ వార్డుకు చెందిన షేక్ మౌలాలి, 13వ వార్డు కు చెందిన పూసపాటి చిన్నమ్మ ఇటీవల మతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు ఒక్కొ కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రావులపల్లి ప్రసాద్ రెడ్డి, శేషారెడ్డి తదితరులున్నారు.

ఏడాదిలోనే పది లక్షల కోట్ల పెట్టుబడులు..

ప్రజాశక్తి - ఉదయగిరి :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ తెలిపారు. గురువారం స్థానిక చెంచురామయ్య నగర్ లో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నాయకులు వెన్నుపోటు దినం అనే పేరుతో కార్యక్రమం నిర్వహించటం అవివేకమని సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతలపాటి బయన్న, మైనారిటీ నాయకులు షేక్ రియాజ్ ,సందాని, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లిపోగు రాజా అంబటి మస్తాన్ యాదవ్, ఉడత సుమన్ యాదవ్, కొండయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చెంచలబాబు యాదవ్

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ టీడీపీయే

ప్రజాశక్తి-కోవూరు:రాష్ట్రంలో అసలు వెన్నుపోటు గురించి చెప్పే స్థితిలో వీపీఆర్ దంపతులు లేరని, అసలు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ టీడీపీయే అని మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలను చెప్పిన హామీలు నెరవేర్చని విషయమై బుధవారం వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తే అది విజయవంతం కావడంతో కోవూరు ఎమ్మెల్యేలో ఆలజడి బయలుదేరిందన్నారు. దీనిని జీర్ణించుకోలేక మాపై అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నెల్లూరు నుంచి నలుగురు బ్రోకర్లను తీసుకువచ్చి నియోజకవర్గంలో పెత్తనం పెట్టారు. దీనిపై మీ పార్టీ నాయకులకు ఏ విధంగా గౌరవిస్తారన్నారో కాస్త దృష్టి పెట్టమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మంచి గుర్తింపు ఇస్తే ఆయనను వెన్నుపోటు పొడిచి టీడీపీలోకి మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసిపి యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, నేతలు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ ప్రసన్న

మొక్కలు నాటండి..పర్యావరణాన్ని కాపాడండి


ఆత్మకూరులో మొక్కలు నాటుతున్న దృశ్యం



కావలి పిజి సెంటర్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం ఆత్మకూరు మండలం నారంపేట సమీపంలోని ఎంఎస్ఎంఈ పార్కు వద్ద ఎన్ఆర్ఈజీయస్ ఏపిడి ప్రతాప్ రెడ్డి, ఏపీఓ మధుసూధన్ లతో కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డిమాట్లాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ కన్వీనర్ సుంకర పెంచలచౌదరి, సీనియర్ నాయకులు కేతా విజయభాస్కర్ రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కావలి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ గ్యారేజ్ లో మెకానికల్ సిబ్బంది ఆధ్వర్యం లో మొక్కలునాటారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎస్‌కె ఖాదర్ మొహిద్దీన్, సూపర్‌వైజర్లు రత్నం, రవిప్రకాష్, జనార్దన్ రావు, ఉద్యోగ సంఘ నాయకులు కలాం, రాంబాబు, గౌస్ మొహిద్దీన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలను నాటిన మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక దళితవాడ పాఠశాల లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, షబ్బీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడితే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమని జిల్లా గ్రంథాలయం కార్యదర్శి కె. కుమార్ రాజా అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా కోవూరు గ్రంథాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించారు.కోవూరు శాఖా గ్రంథాలయం లో సమ్మర్ క్యాంప్ లో భాగంగా గ్రంథాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమం లో కోవూరు పంచాయతీ వార్డు సభ్యులు ఇంతా విజయమ్మ,ప్రముఖ న్యాయవాది బాబూ రావు, రేషన్‌షాపుల జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రంథాలయ పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎం దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం విద్యా శాఖ కార్యాలయం వద్ద గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మన్నేపల్లి శ్రీనివాసులు పాల్గొ న్నారు, . ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవడానికి ఉద్యమంలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కదలా లన్నారు. భూతాపం, అకాల వర్షాలు, భూకంపాలు, సునామీ వంటి విపత్తులకు పర్యావరణాన్ని విధ్వంసం చేయడమే కారణమని తెలిపారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భావితరాలకు కన్నీరు మిగులుతుందని పేర్కొన్నారు. వారసత్వంగా ఆస్తులు, అంతస్తులు ఇవ్వడం కాదని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని కానుకగా అందరం అందివ్వాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 , పాతపాటి వెంకటరత్నం, పర్యావరణ మిత్ర పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్, మత్స్య శాఖా అభివద్ధి అధికారి ఏ. పొట్టేయ్య , రిటైర్డ్ లైబ్రేరియన్ భూపతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిర్పీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ,ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం 2025 కార్యక్రమం కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ. మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్. ఫారెస్ట్ ఆఫీసర్ పాల్గొన్నారు. మొక్కలను నాటారు. కార్యక్రమంలోగౌరవ శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ . మాజీ పట్టణ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త. పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు కిరణ్, తిరివిది ప్రసాద్, ఆత్మకూరు నాగరాజు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పి.జి. కాలేజీలో

కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీలో "వన మహోత్సవ కార్యక్రమం" ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో భాగంగా కళాశాల ఆవరణలో సుమారు 200 మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల తరపున ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి. శైలజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పి శ్రీనివాస్, డాక్టర్ ఎం సుశీల, పీడీ మణికంఠ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు

ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా వింజమూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వనం - మనం మహోత్సవం కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాలతో వింజమూరు మండల నాయకత్వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సిహెచ్ సి డి డి ఓ కార్తీక్ టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు ఉన్నారు.

చేనేతల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో 75 లక్షల వ్యయంతో చేనేతల కోసం క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ కాలనీల్లో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కోవూరు మండలానికి సంబంధించి పాటూరు చీరలంటేనే జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉండేవన్నారు. గత ప్రభుత్వం చేనేతల అభివృద్ధిపై ఆశించిన మేర దృష్టి సారించిన దాఖలాల్లేవన్నారు. ఫలితంగా చేనేతలు పూర్తిస్థాయిలో నష్టాల్లో కూరుకుపోయారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేనేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇక రానున్న రోజుల్లో దీనేతలకు మహర్దశ రానుందన్నారు. ఈ సందర్భంగా ఆమె అల్లు పడుతున్న చేనేత కార్మికులతో చీరలు, వాటికి సంబంధించిన తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆమె వెంట పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, తహశీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ట్రాన్స్కో ఈఈ రమేష్ చౌదరి, డీఈ మధుసూదన్‌రెడ్డి, వివిధ శాఖల ఏఈలు చైతన్య, మునిరాజాఏపీఎం సుబ్బరాజు, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి, నల్లపరెడ్డి సురేష్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, తిరుమూరు అశోక్‌రెడ్డి, సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఏ

ప్రయివేటు ఫైనాన్స్ దుర్మార్గాలను అరికట్టాలి

ప్రజాశక్తి-కావలి:ప్రయివేటు ఫైనాన్స్ దుర్మార్గాలను అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులుఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో కావలి డిఎస్‌పికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కావలి డివిజన్‌లో ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలు, తండల్ వ్యాపారస్తులు, కాల్‌మనీ చేసేవారి దుశ్చర్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కలిగిరి మండలంలో దువ్వూరు గ్రామం లో కల్లుగీత కార్మికులు కొమరం రత్తయ్య ఇంటికి 4వ తేదీ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారు నల్లరంగు పూశారని,అందువలన రత్తయ్య ఆత్మహత్య చేసుకొన్నారని తెలిపారు. పది రోజుల క్రితం దగదర్తిలో కూడా ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ప్రైవేటు ఫైనాన్స్ వారు రెండు డ్యూలు కట్టకుంటే ఆటోలు తీసుకొనివెళ్లి పోవడం చేస్తున్నారని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తప్పకుండా చర్యతీసుకుంటామని డిఎస్‌పి హామీ ఇచ్చారని తెలిపారు. జెడ్డా వాసు, జరుగుమల్లి విజయ రత్నం, జ్వాలా తిరుపతి, లక్ష్మి నర్సు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ కావ్యాపై మాజీ ఎంఎల్ఏ ధ్వజం

ప్రజాశక్తి-కావలి.:కావలిని కాపు కాస్తా! అంటూ కక్ష్య పూరితపరిపాలన చేస్తున్నాడంటూ కావలి ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డిని కావలి మాజీఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం వైసిపి కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వ హించి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యేగా సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో తను ప్రదర్శించిన పైలాన్ విధ్వంసంపై ప్రజలకు, మేధావులకు, ప్రజాసంఘాలను, డాక్టర్స్‌ను ఒక వేదిక ఏర్పాటు చేసి స్క్రీన్ మీద పైలాన్ ధ్వంసం విషయాన్ని వివరించడం అక్కడ వారి అందరిని కూడా ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలు, మేధావులు అందరూ ఈ సమావేశానికి హాజరైతే నియోజకవర్గంలో సంవత్సరంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించలేదన్నారు. వచ్చేసంవత్సరం లో అభివృద్ధి పనులను ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చేస్తానని చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు భావించినప్పటికీ అక్కడ ఇటువంటి ప్రచారం ఏమి లేకపోవడంతో ప్రజలు కొంత అసంతృప్తికి గురయ్యారన్నారు.ఆర్కే డాబా యజమాని ఆర్కే కృష్ణారెడ్డిని తను ఎన్నికలకు ముందు తన మీద దుష్ప్రచారం జరిగించారని ఉద్దేశంతో తనను ఘోరంగా కొట్టి తన జీవన ఉపాధి అయిన డాబా హోటలను ఖాళీ చేయించారన్నారు.ఎప్పుడైనా? ఎక్కడైనా? అని ప్రతాప్ రెడ్డి ఈ సమావేశంలో సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశంపార్టీ మాజీకౌన్సిలర్స్, నాయకులు, బోగోలు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, మద్దిబోయిన వీర రఘు, కనపర్తి రాజశేఖర్, పందిటికామరాజు, పుల్లాశ్రీనివాసులు రెడ్డి, నాగేశ్వరమ్మ, కలికి శ్రీనివాసులురెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గుడ్లూరుమాల్యాద్రి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి

వైసిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చిరమన వైసిపి నాయకులు గోడా భాస్కర్ రెడ్డి తండ్రి రమణారెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా గోడా రమణారెడ్డి చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండలంలోని కావలి ఎడవల్లి నాయకులు నేలపాటి శ్రీనివాసులు, మండల వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.



వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 1నుంచి 5వ తేదీ లోపు రేషన్ షాప్ డీలర్స్ వృద్ధులు, వికలాంగుల వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశించడమైనది. ఈ విషయం పై గౌరవ నెల్లూరు జిల్లా జెసి, డిఎస్‌ఒల ఆదేశాల మేరకు కోవూరు మండల తహశీల్దార్ పర్యవేక్షణలో నెల్లూరు జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వి. కృష్ణారెడ్డి మండలం లోని తన షాపు పరిధిలోని వృద్ధులు, వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి సరుకులు అందజేశారు.ఇదే విధంగా మండలంలోని 47రేషన్ షాపు డీలర్స్ అందరూ చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని 1513రేషన్ షాప్ డీలర్స్ అందరూ పంపిణీ చేసి ప్రభుత్వం మన పై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి కోరారు.

ఎపిఇడబ్ల్యుఐడిసి చైర్మన్‌ను కలిసిన ఎంఎల్ఏ

ప్రజాశక్తి-కావలి.:ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయల కోర్పొరేషన్ (ఏపిఈడబ్ల్యుఐడిసి) చైర్మన్ ఎస్. రాజశేఖర్,ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌ని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. తమ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను రాజశేఖర్ ఘనంగా సత్కరించారు.

ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి-మర్రిపాడు

పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన అనంతరం విద్యార్థుల్లో పఠనా శక్తి సృజనాత్మక విలువలు పెంపొందించుకొనుటకు రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో ఏప్రిల్28వ నుండి జూన్ 6 వరకు 40 రోజులపాటు వేసవి విజ్ఞాన తరగతులు ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా మర్రిపాడుశాఖ గ్రంథాలయంలో ప్రతి బుధ గురువారాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందేందుకు పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్ కథలు, క్విజ్ ఆటపాటలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం రమణమ్మ పాల్గొన్నారు.

వైసిపికి భారీ షాక్..

ప్రజాశక్తి-కావలి:కావలి నియోజకవర్గంలో వైసీపీ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది. వైసీపీ ముఖ్య నేతలు వైసీపీ కి భారీ షాక్ ఇస్తున్నారు. వైసీపీ ముఖ్య నేతలు త్వరలో వైసీపీని వీడి, టీడీపీ లో చేరబోతున్నారు. జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచులు భారీగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో దగదర్తి జెడ్పిటిసి తాళ్లూరి స్వరూపారాణి, ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, తాళ్లూరి రవి నాయుడు, సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దగదర్తి మండలం నుండి 8 మంది ఎంపీటీసీ సభ్యులు, పలువురు గ్రామ సర్పంచులు సైకిల్ బాట పట్టనున్నట్లు సమాచారం.

బక్రీద్‌ను ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-ఎఎస్ పేట: తహసీల్దార్ కార్యాలయంలో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్.... అనుమ సముద్రం పేట మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ తహశీల్దారు జి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో, బక్రీద్ పండగను దృష్టిలో ఉంచుకొని కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహశీల్దారు మాట్లాడారు.సమావేశంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ఎస్ఐ ఏ. సైదులు, మండల అభివృద్ధి అధికారిణి, ఆర్ఐ మస్తాన్ వలి, ఏవో రజిని, తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

ఆత్మకూరులో స్పెషల్ గ్రీవెన్స్‌డే

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూర్ ఆర్డీఓ ఆధ్వర్యంలో పేటలో స్పెషల్ గ్రీవెన్స్ డే...అనుమ సముద్రంపేట మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ బి. పావని అధ్యక్షతన స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి వారి సమస్యల కు సంబంధించిన అర్జీలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ పేట మండల ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ..ఏఎస్ పేట లోని దర్గా సెంటర్లో మురుగు నీరు రోడ్ల పైన ప్రవహిస్తుందని, మజారా గ్రామమైన గండు వారి పల్లెలో కూడా పారిశుధ్యం లోపించిందని, పేటలోని పంచాయతీ పాలన అటకెక్కిందని, తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఆర్‌డిఒ పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌ను పిలిపించి వెంటనే పారిశుద్ధంపై దృష్టి పెట్టాలని, ఆదేశించడం జరిగింది.

ఎంఎల్ఏ కాకర్లకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నిరుపేద వధువుకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెళ్లికానుకను ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ట్రస్ట్ ద్వారా మండల నాయకులతో నూతన వధువుకు కానుకను అందజేశారు. పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెళ్లికానుకను మండల కన్వీనర్ బయన్న ద్వారా మండల నాయకులతో పట్టణంలోని గండిపాలెం రోడ్ క్రిస్టియన్ పాలెం నిరుపేద కుటుంబానికి చెందిన బండారి బాబురావు లేట్ - గురువమ్మ లేట్ కుమార్తె ఎస్తేరు వివాహ కు శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయలను నూతన వధువుకు పెళ్లి కానుకను అందజేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు రియాజ్, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు ఎస్ సి సెల్ నాయకులు రాజా, బీసీ సెల్ నాయకులు మతకాల శ్రీనివాసులు మాజీ సొసైటీ అధ్యక్షులు వెంకటస్వామి నరసింహులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

:ఆత్మకూరు మండలం, గండ్లవీడు గ్రామంలో గురువారం జరిగిన ప్రముఖ న్యాయవాది, వైసిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు బావమరిది వివాహ వేడుకలకు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు. గండ్లవీడు గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. నూతన వధువరూలైన చింతా చిన కామాక్షయ్య, అంజనీదేవి దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులుకు శుభాభినందనలు తెలిపారు. ఆయన వెంట వైసిపి నాయకులు పాలేటి వెంగళరెడ్డి, కొల్లి దొరస్వామినాయుడు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, కొప్పోలు వెంకటేశ్వర్లు, దాడి శ్రీనివాసులునాయుడు, తోడేటి అశోక్‌లు ఉన్నారు.

మంత్రి ఆనం దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. వెంకట్రావుపల్లి నుండి పొగాకు కూలీలతో వెళ్తున ఆటోనుమర్రిపాడు వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. జరిగిన సంఘటన తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమని, మిగిలిన బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు.

ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కావలి

:ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్ కావలిలో అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఈ నెల 6 వ తేదీ నుండి ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుంది. ఈ శిక్షణ కాల పరిమితి మూడు నెలలు ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణలో చేరబోవు విద్యార్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు గరిష్ట వయసు 35 సంవత్సరాల లోపు ఉండవలెను.

నేడు మంత్రి కందుల దుర్గేష్ కావలికి రాక

ప్రజాశక్తి-కావలి

పెహల్గాం లో దుండగుల దాడిలో మరణించిన సోమిశెట్టిమధుసూదన్ కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ ప్రకటించినట్లు తన సొంత డబ్బులు రూ.50 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడానికి పవన్ కళ్యాణ్ తరపున కావలి టౌన్ లోని వారి స్వగృహానికి కందుల దుర్గేష్ టూరిజం మంత్రివర్యులు, అజయ్ కుమార్ టిడ్కో చైర్మన్ లు విచ్చేసి మధుసూదన్ అమ్మ పేరు మీద రూ.5 లక్షలు, వారి ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.22.50 లక్షల చొప్పున వారి శ్రీమతికి మొత్తం రూ. 50 లక్షలు శుక్రవారం (జూన్ 6వ తేదీమధ్యాహ్నం) చెక్కులను అందించ బోతున్నారని కావలి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఆళహరి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.